


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 141 ఆదివారం 25 - 1 - 2026 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 141 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SUNDAY January 2026 PAGES : 8 Rs :2-00




# సాంబన్న జన్మదినోత్సవ సంబరాలకు పర్చూరు సిద్ధం

- సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లిన నాయకత్వం
- రక్తదానంకంటి వైద్యం ప్రధాన ఆకర్షణ
- క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం
- ఉచిత మెగా కంటి వైద్య శిబిరం: తమ నేత జన్మదిన వేడుకలకు సిద్ధమవుతున్న గ్రామాలు
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరగనున్న "సాంబన్న సంబరం"

రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 24: నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబన్న జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 26వ తేదీ సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం తో పాటు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన జన్మదినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరగనున్నాయి.ప్రజాసేవే లక్ష్యంగా, అభివృద్ధే దిశగా సాగుతున్న సాంబన్న నాయకత్వానికి గుర్తింపుగా ఈ వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించాలని కార్యకర్తలు నిర్ణయించారు. ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని చాటేలా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటాలని యువత నేతలు పిలుపునిచ్చారు.అలాగే ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు. పేదలు, వృద్ధులు, కూలీలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లతో గ్రామాలు సర్వాంగ సుందరంగా అలంకరించబడ్డాయి. గ్రామ గ్రామాన సభలు, సేవా కార్యక్రమాలు, అభిమానుల సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనుండగా, గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమాలు చేపట్టేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సాంబన్నకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తనున్నాయి. మొత్తంగా నియోజకవర్గం అంతటా "సాంబన్న సంబరం" పండుగలా జరగనుంది.

# ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యం

- రాష్ట్రంలో ఒక మంచి వాతావరణం సృష్టించడం జరుగుతుంది- రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్.
- జిల్లాలో పెద్ద ఎత్తున పర్యాటక అభివృద్ధి: జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులు నిర్మాణాలు- ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.



**రాయల్ జర్నలిజం (రేపల్లె), జనవరి 24 :** ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో బాగంగా 4 వ శనివారం ఉదయం బాపట్ల జిల్లా,రేపల్లె మండలం కేంద్రం నందు ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందునిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి మల్లిఖార్జున,బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక సభ ఫ్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛందంగా ఉంచాలని ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛంధ్ర ఉంచాలని ఉద్దేశంతో 2025 జనవరి నుండి రాష్ట్రములో ప్రతినెల మూడో శనివారమును స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడ ఒకచోట స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. బావి తరాల భవిష్యత్ గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడుని, రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒక మంచి వాతావరణం సృష్టించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు చేయడం కూటమి ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని తెలిపారు, కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారంగా పెన్షన్లు పెంచడం జరిగిందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని, డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, పోలీసు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఆములు పరచడం జరిగిందని అప్పుడు ఈ కార్యక్రమాని ఇతర రాష్ట్రాల్లో కూడా అములు చేయడం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్, ఇనుము, హాస్పిటల్ నుంచి వచ్చే వేస్టేజ్ వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని తెలిపారు. వేస్టేజ్ వల్ల ఆదాయం వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రములో స్వచ్ఛ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా వేస్టేజ్ని వివిధ రకాలుగా ఉపయోగించి ఆదాయం వచ్చే విదంగా ముఖ్యమంత్రి ఆలోచించారని తెలిపారు. పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ రథాల ద్వారా చెత్త, వేస్టేజ్ ని సేకరించే సమయంలో ప్రజలు రోజు వారి ఉపయోగించుకొని వస్తువులను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రేపల్లె నుండి తెనాలి వరకు రెండో వ రైల్వే లైన్ నిర్మాణానికి, రేపల్లె నుండి బాపట్ల వరకు నాలుగు లైన్ రోడ్డు నిర్మాణా పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకు రావడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి, వివిధ దేశాల నుండి వచ్చే బౌద్ధ మతస్థులు కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రూ. 20 కోట్లు నిధులు మంజూరు కు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగిందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో అన్ని విధాలుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ప్రతి నెల3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ కొత్త సంవత్సరంలో జీరో గ్యాస్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న వేస్టేజిని కాల్వల లో వేయడం వల్ల అంత సముద్రము నీటిలో కలుస్తుందని దీనివల్ల చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ఇబ్బంది కలిగించడంతో పాటుగా సముద్ర ప్రాంతాలను కలుషితం జరుగుతుందని, జిల్లాకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రం తో పాటు మన చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవలన్నారు. అప్పుడే మన ప్రాంతం, మన జిల్లా, మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పరిశుభ్రత నిర్వహణపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం పారిశుధ్య కార్మికుల ను మంత్రి, ఎంపీ,ప్రత్యేక అధికారి,కలెక్టర్ చేతులమీదుగా కార్మికులను ఘనంగా సన్మానించారు. మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మరియు బాల్య వివాహాల పై నిర్వహించి పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు, ఆడపిల్లలను కనిన తల్లులకు మొక్కలను మంత్రి అందజేశారు. అంతకుముందు స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా రేపల్లె మండల కేంద్రం రామలక్ష్మి థియేటర్ రోడ్డు నుండి ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఆవరణలో మంత్రి, ఎంపీ,ప్రత్యేక అధికారి కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది.కళాశాల ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసిన స్వచ్ఛ రథాలను మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, రేపల్లె మండలం ఆర్డీఓ యన్.రామలక్ష్మి, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డ్వామా పి డి.విజయలక్ష్మి, డి పి ఓ.బి సి సంక్షేమ శాఖ డి డి శివలీలా,డి ఆర్డీఏ పి డి.సింగయ్య,సి పి ఓ.ఏ.ఎస్.రాజు,మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు,కళాశాలలు పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# దేవాంగపురిలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ




రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 24:
మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర (స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్) కార్యక్రమ ర్యాలీని పంచాయతీ సెక్రటరీ మందలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతను పాటించే విధంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి, గ్రామములో పరిసరాలలో పారిశుధ్య కార్మికులు, గ్రామ పెద్దలు సాకారంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సజ్జా రేణుక, సజ్జా సూర్య బాలనందం, పృథ్వి వెంకటేశ్వర్లు, దున్న శేషాలక్ష్మి, చిన్నరావు, బందారు వెంకట సుబ్బారావు, బూసి రామ్ బాబు, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పింజల శైలజా, సచివాలయ, పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది,ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మునగ ఉత్పత్తుల ద్వారా పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24:**
అత్యధిక పోషక విలువలున్న మునగ ఆహార పంటగా నేడు భారతదేశమంతటా విస్తరిస్తున్నదని, ఆరోగ్య పరిరక్షణా ఔషధంగా కూడా విస్తృత ప్రచారం పొందుతుందని, ఈ తరుణంలో మునగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై వ్యవసాయ విద్యార్థులు దృష్టి పెడితే వారు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం లభిస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి.సబ్ ప్లాన్ 2025-26 లో భాగంగా ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మునగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మునగ అనేక వ్యాపారాలకు అవకాశమిస్తుందని, మునగ ఉత్పత్తుల ద్వారా పరిశ్రమలను నెలకొల్పే మంచి పరిస్థితులు నెలకొన్నాయని, విద్యార్థులు ఈ పరిశ్రమల స్థాపన పట్ల ఆసక్తి చూపాలని, ఆ ఆసక్తే వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశమున్న మునగ పరిశ్రమల స్థాపన చేపట్టే దిశగా ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించబడింది. తమిళ నాడుకు చెందిన మొరింగా ప్రామిస్ వెల్ నెస్ వ్యవస్థాపకుడైన రంజిత్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని మునగ పారిశ్రామిక ఉత్పత్తుల వలన ఉండే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజెప్పి విద్యార్థులను మునగ పరిశ్రమల స్థాపనపట్ల చైతన్యపరిచారు. ఉద్యానవన విభాగ విశ్వవిద్యాలయ అధిపతి డా.వి.శ్రీలత మునగ సాగులో



మెళకువలను వివరించి, చీడ పీడ నివారణకు తగు సూచనలు తెలియజేసారు. మునగ ఉత్పత్తులను తయారీ విధానంపై డా.ఎన్. రత్నకుమారి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మి మాధురి, డా.జి. స్నేహ లీల, డా. సి.హెచ్.హేమంత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్ల ను తీర్చిదిద్దాలి: కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24:**
బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహిళ శిశు సంక్షేమ శాఖ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన బాల్య వివాహాల విముక్తి రథం ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. నేను భారతదేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతానంటూ రథంపై జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేశారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ చెప్పారు. బాల్యవివాహాలతో కలిగే




అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈ రథం 20 రోజులు పర్యటించనుందన్నారు. గ్రామాలలో పర్యటిస్తూ బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులను చేద్దాం, బాల్య వివాహాలు అరికడదాం - బాలికలను రక్షిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, పిఓ కృష్ణ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ కిషోర్, కోఆర్డినేటర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 24:
పశువులలో సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, బాపట్ల పశు వైద్య శాఖ ఏడి శ్రీనివాసరావు చెప్పారు. కర్లపాలెం మండలం పెద్దపులుగువారి పాలెం గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం నందు పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి మందులు పంపిణీ చేశామన్నారు. పాడి రైతులు పశువులకు వ్యాపించే వ్యాధులను గమనించి ఎప్పటికప్పుడు టీకాలు వేయించుకోవాలన్నారు. అదేవిధంగా పశు బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని 15% రైతులు జమ చేస్తే మిగిలిన 85 శాతాన్ని ప్రభుత్వం భరించి బీమా సదుపాయాన్ని అందిస్తుందన్నారు. రైతులందరూ పశు బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాపట్ల నియోజకవర్గం పరిధిలో మొబైల్ వెటర్నరీ క్లినిక్లు ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ అంబులెన్స్ ద్వారా గ్రామాలలో పర్యటిస్తూ పశువులకు అవసరమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ అంబులెన్స్ వచ్చే సమయంలో ముందుగానే రైతులకు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 654 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 194 మంది రైతులు సద్వినియోగపరుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్యులు నాగార్జున, ప్రసన్న కుమారి, సంగం డైరీ వైద్యులు ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24:
యువకుడి చేతికి గాయం కావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం బేతనీకాలనీకి చెందిన లంక భాను ప్రకాష్ చేతికి తీవ్ర గాయమై వైద్యం చేయించుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని బాధితుడికి ఆర్గనైజేషన్ ద్వారా సహకారం అందించాలని స్థానికులు కోరడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో లంక భాను ప్రకాష్ కు శనివారం సహాయం అందించామన్నారు. పేదరికంతో ఉన్న డబ్బులతో తల్లిదండ్రులు భాను ప్రకాష్ ను చదివిస్తున్నారని ఇలాంటి సమయంలో చేతికి తీవ్రస్థాయిలో గాయం కావడం ఆర్థిక భారం కావడం బాధాకరమైన విషయం అన్నారు. బాధితుడుకు తమ వంతు సహకారాన్ని అందించామని, మరికొందరు దాతలు ముందుకు వచ్చి భాను ప్రకాష్ చేతికి అవసరమైన చికిత్సకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు,మద్దోబోయిన గోపి,బీమా కోటేశ్వరరావు, బొగ్గవరుపు శివ,కోడిరెక్క రవి,తదితరులు పాల్గొన్నారు.

# నాగులపాలెం అభివృద్ధికి అంకుబాబు ఉదార విరాళాలు

**స్మశాన వాటిక అభివృద్ధికి రూ.8 లక్షల విరాళం**
**రోటరీకి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేత**
**దాతృత్వాన్ని అభినందించిన ఎమ్మెల్యే ఏలూరి**




రాయల్ జర్నలిజం (పర్చూరు) జనవరి 24:నాగులపాలెం గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణకు సీనియర్ పాత్రికేయులు కొల్లా అంకుబాబు తన సేవా మనసును చాటుకున్నారు. తన సతీమణి విజయతో కలిసి నాగులపాలెం గ్రామంలోని స్మశాన వాటిక (బరియల్ గ్రౌండ్) అభివృద్ధి పనుల కోసం రూ. 8,00,000/- విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని తన మామ దివంగత కొల్లా చిన వెంకయ్య, బావ దివంగత కొల్లా సత్యనారాయణల స్మారకార్థంగా అందజేయడం విశేషం. గ్రామానికి శాశ్వతంగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమానికి ఈ విరాళం ఎంతో దోహదపడనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజారోగ్య పరిరక్షణకు మరో ముందడుగుగా, పర్చూరు సెంట్రల్ రోటరీ క్లబ్?కు ఆక్సిజన్ కాన్సంట్రేటర్?ను అంకుబాబు విరాళంగా అందించారు. తన అత్త వెంకయ్యమ్మ పేరు మీద అందించిన ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్?ను అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన రోగుల సేవకు వినియోగించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంకుబాబు దాతృత్వాన్ని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవలు అత్యంత అవసరమని పేర్కొంటూ, కొల్లా అంకుబాబు కుటుంబం చేసిన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన ప్రశంసించారు.

# నిత్యావసరాలు అందజేత



రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 24:మండలంలోని దేవాంగపురి అయోధ్య నగర్ లో నివాసం ఉంటున్న గుత్తి పరమేష్ క్యాన్సర్ కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఒక నెలకి సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్వని, స్టేట్ కో-ఆర్డినేటర్ ఉడత చంద్రశేఖర్, చీరాల కో-ఆర్డినేటర్ మలిపెద్ది వీరబాబు, పొదిలి కోటేశ్వరరావు, ఉప్పుగంటి సాంబశివరావు పాల్గొన్నారు.

# న్యూ రోశయ్య యానాది కాలనీలో పల్లెనిద్ర కార్యక్రమం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 24:
మండలంలోని రామన్నపేట పంచాయితీ న్యూ రోశయ్య యానాది కాలనీలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు అభ్యర్థన మేరకు వేటపాలెం పోలీసులు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్ సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, పిల్లలు చదువుకుంటానికి తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వేటగిరి సంజీవరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ను ముట్టుకోరు

- యువత అప్రమత్తంగా ఉంటూ.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి- ఏపీ ఈగల్ చీఫ్ అకే.రవికృష్ణ
- గంజాయిని నిరోధించడంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం
- గంజాయి సేవించిన, నిల్వ చేసిన, రవాణా చేసిన చట్టపర కఠిన చర్యలు తప్పవు- జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్
- దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది - బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24:ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో శనశనివారం నిర్వహించిన "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఈగల్ చీఫ్ అకే.రవికృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఈగల్ ఎస్పీ మహేశ్వరరాజు పాల్గొన్నారు. ఈ సందర్భముగా బాపట్ల టౌన్ అంబేద్కర్ సెంటర్ నుండి 1000 మంది విద్యార్థులతో వాకథాన్ నిర్వహించగా బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్ జెండా ఊపి ప్రారంభించగా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు ముగించడం జరిగింది. తదుపరి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అకే.రవికృష్ణ మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ను ముట్టుకోరు అనే కీ క్యాంపెయిన్ రాష్ట్రం అంతట ఈగల్ వ్యవస్థ చేపడుతుందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గతం లో డ్రగ్స్ కేసులో పట్టుబడి శిక్ష అనుభవిస్తున్న విద్యార్థుల గురించి వివరిస్తూ విజయవాడలో జరిగిన ఒక కేసులో బీటెక్ చదువుతున్న ఒక అబ్బాయి, అమ్మాయి సింథటిక్ డ్రగ్స్?తో పట్టుబడ్డారు. అప్పుడు ఆ అబ్బాయి ఒక ప్రశ్న అడిగాడు "మేము మా సొంత డబ్బులతో ఒక గ్రాము డ్రగ్ కొనుక్కున్నాం. అందులో తప్పేంటి?" అని అప్పుడే వారికి అర్థమయ్యేలా చెప్పాం ఒక గ్రాము డ్రగ్ కోసం ఇచ్చే డబ్బుతో పాకిస్తాన్ లాంటి దేశాల్లో ఉగ్రవాదానికి ఆయుధాలు కొనుగోలు చేయబడుతున్నాయి. ఒక ఏకే--47 బుల్లెట్ విలువ సుమారు 200 రూపాయలు. అంటే ఒక గ్రాము డ్రగ్ డబ్బుతో ఎన్నో బుల్లెట్లు వస్తాయి. మీరు డ్రగ్స్ వాడటం అంటే కేవలం మీ ఆరోగ్యాన్ని కాదు -- దేశ భద్రతను కూడా ప్రమాదంలోకి నెట్టడమే అని తెలపడం జరిగింది. పాకిస్తాన్ లాంటి దేశాలు భారత్ లోని యువతి యువకులను లక్ష్యంగా పెట్టుకొని వివిధ మార్గాల ద్వారా హెరాయిన్, మెర్త్ వంటి డ్రగ్స్ ను భారత్ లోకి సరఫరా చేస్తూ సంపాదించిన డబ్బుతో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్ లోని యువతను బలహీన పరిచే దిశగా చేసి దేశాన్ని బలహీనపరిచి ఉగ్ర కుట్రలకు తెరలేపుతున్నారు. కనుక యువత అప్రమత్తంగా ఉండి అట్టి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశ భద్రతకు ముప్పు వాటిల్లకుండా డ్రగ్స్ పై సమాచారం ఉన్నచో ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇటీవల దేశంలో జరిగిన ఉగ్రదాడుల గురించి మీ అందరికీ తెలుసు. దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్?ను ముట్టుకోడు. డ్రగ్స్ అనేది కేవలం సామాజిక నేరం కాదు -- ఇది జాతీయ భద్రత సమస్య అన్నారు. ఒక యూనివర్సిటీ విద్యార్థి సింథటిక్ డ్రగ్స్?తో పట్టుబడ్డాడు. అతను చెప్పిన మాటలు మనందరినీ ఆలోచింపజేస్తాయి. "అమ్మ ఎన్నిసార్లు చెప్పినా వినలేదు, ఫ్రెండ్స్ ఫోన్ నెంబర్ లు బ్లాక్ చెయ్యమంటే చెయ్యలేదు, అమ్మ మాట వినలేదు. ఈ రోజు జైలు శిక్ష అనుభవిస్తున్నాను" అన్నాడు. ఒక వారం రోజుల్లో ఉద్యోగం రావాల్సిన అబ్బాయి -- తన బంగారు భవిష్యత్తును తానే నాశనం చేసుకున్నానని వాపోయాడు.ప్రతి తల్లి తండ్రి ఒకటే కోరుకుంటారు -- పిల్లలు చదువుకోవాలి, మంచి స్థాయికి రావాలి. ఆ ఆకాంక్షలను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపరేషన్ చైతన్యం, సేఫ్ క్యాంపస్ వంటి కార్యక్రమాల ద్వారా గంజాయి, డ్రగ్స్?ను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. చెక్?పోస్టులు, సర్వేలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మీ ప్రాంతంలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి కనిపిస్తే వెంటనే 1972 నంబర్?కు సమాచారం ఇవ్వండి. మీ ఒక్క ఫోన్ కాల్ -- ఎన్నో జీవితాలను కాపాడుతుందని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఈగల్ (జూగా+రాజు) ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా



ప్రవేశపెట్టిందని తెలిపారు. యువతి యువకులు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే శనివారం బాపట్ల జిల్లాలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా యువతను డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 2000కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాలు, వివిధ ప్రజా ప్రదేశాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గంజాయి సేవించిన, నిల్వ చేసిన, రవాణా చేసిన లేదా గంజాయితో ఏ రూపంలోనైనా సంబంధం ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి నిర్మూలననే లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతోందని, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని ఆయన అన్నారు. గంజాయిని నిరోధించడంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కీ పర్ఫామెన్స్ ఇండెక్స్ (ఖూ×)లో బాపట్ల జిల్లా అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, సమాచారం తెలిసిన వెంటనే



సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎస్పీ ప్రజలకు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు సైంటిస్టులు, డాక్టర్లు, న్యాయమూర్తులు, లాయర్లు, ఐపీఎస్ అధికారులు, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ప్రతి తల్లిదండ్రులు, గురువులు ఆకాంక్షిస్తారని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే బాధ్యత యువతదేనని స్పష్టం చేశారు.డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం మాత్రమే కాకుండా జాతీయ భద్రత, సంస్కృతి, సంప్రదాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల స్నేహితుల మధ్య తేడా తెలియకపోవడం, వ్యక్తిగతంగా, కుటుంబపరంగా నష్టాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు."డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని యువత హృదయాల్లోకి తీసుకెళ్లిన ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని డ్రగ్స్ వినియోగిస్తున్న వారిపై సమాచారం ఉంటే గోప్యంగా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ తయారీ, సరఫరా, విక్రయం వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.చివరిగా ఈగల్ ఎస్పీ మహేశ్వర రాజు విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమము లో బాపట్ల ఏఎస్పీ గోగినేని రామాంజనేయులు, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ , రమేష్ హాస్పిటల్ తరుపు హెచ్ ఆర్ భారత్, ఫౌండర్ సమంత, కోఆర్డినేటర్ నరేష్, ఈగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# సాంకేతిక లోపంతో ఆగిన రైలు

## సిగ్నల్ వ్యవస్థ పని చేయని వైనం- 25 నిమిషాలకు కదిలిన రైలు

రాయల్ జర్నలిజం (వేమూరు), జనవరి 24:
సిగ్నల్ వ్యవస్థ సాంకేతిక లోపంతో వేమూరు సమీపంలో తెనాలి నుండి రేపల్లెకు వెళ్లే ప్యాసింజర్ రైలు( రైలు నెంబర్ 67 233) సాంకేతిక కారణాల వల్ల శనివారం సాయంత్రం వేమూరు స్టేషన్ ఔటర్ లో అంబేద్కర్ నగరకు సమీపంలో నిలిచిపోయింది. సిగ్నల్స్ వ్యవస్థ సరిగా పనిచేయని కారణంగా రైలు ఆగిపోవడంతో సమాచారం అందుకున్న స్టేషన్ సిబ్బంది స్పందించి లోపాన్ని సరి చేశారు. దీంతో 25 నిమిషాల పాటు రైలు అక్కడే నిలిచిపోయింది. ఆగిన రైలు 26వ నిమిషంలో ముందుకు కదిలింది. వేమూరు స్టేషన్ కు సాయంత్రం ఐదు గంటలకు రావలసిన రైలు ఐదు గంటల 27 నిమిషాలకు స్టేషన్లో ఆగి ముందుకు సాగింది. రైలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చింది.



# బాలికలు విద్య, ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి




**రాయల్ జర్నలిజం (వేమూరు), జనవరి 24:**
బాలికలు విద్య, ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలియజేశారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలో బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008 నుండి జాతీయ బాలిక దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. బాలికల పట్ల లింగ వివక్షత లేకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై బాలికలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సరోజిని, అమల, రాజకుమారి, ధనమని, రెబ్బమ్మ, లక్ష్మి, మాధవి, మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24: కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అధికారులతో అక్కడే సమావేశమయ్యారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మార్గం నిర్దేశం చేశారు. జిల్లాలో జరిగే వేడుకలు వైభవంగా ఉండాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, అధికారులు, ప్రజలు, చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణమంతా మొవ్వెన్నెల జెండాలు రెపరెపలాడాలని, అందుకొరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అతిథులు, చిన్నారులకు స్నాక్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రగతిని చాటేలా శకటాలు, స్టాల్స్ ప్రదర్శన ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బిసి సంక్షేమ బాలికల వసతి గృహం తనిఖీ



రాయల్ జర్నలిజం(రేపల్లె), జనవరి 24 : ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంది. బాలికలు అందరు బాగా చదువుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లికార్జున తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తో కలసి రేపల్లె మండల కేంద్రం నందు ప్రభుత్వ



బి సి సంక్షేమ బాలికల వసతి గృహము ను పరిశీలించారు. ముందుగా వసతి గృహం లోని వంట గదిని ఉన్న కోడి గ్రుడ్లు, కూరగాయలను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారంగా భోజనం హాస్టల్ వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడుతూ వసతి గృహంలో మంచి భోజనం పెడుతున్నారా! బెడ్స్, దుప్పట్లు అందరికీ ఉన్నాయని, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ప్రభుత్వం బాలికల చదువు కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, మీరందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సంక్షేమ మరియు సాధికారత అధికారణీ శివలీలా, వార్డెన్ వనిత అసిస్టెంట్ బి సి సంక్షేమ అధికారి శివనాగేశ్వర్, తహశీల్దార్ యం.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి




రాయల్ జర్నలిజం (వేమూరు) జనవరి 24: ప్రతి కుటుంబం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రవికుమార్ చెప్పారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామపంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి అన్నారు. దానితోపాటు ప్రతి కుటుంబం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే రీతిలో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రవీంద్ర కుమార్, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, డిప్యూటీ ఎంపీడీవోలు కోటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, ఏపీఎం శోభన్, ఏపీవో సత్య కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ, ఏఎన?ంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



రాయల్ జర్నలిజం వేటపాలెం, జనవరి 24:
జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేట జెడ్పీ హైస్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సీడీపీవో టి. ఝాన్సీ మాట్లాడుతూ బాలిక అంటే కేవలం కుమార్తె మాత్రమే కాదు ఆమె ఒక తల్లి, ఒక నాయకురాలు, ఒక ఉపాధ్యాయురాలు, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి అని, బాలికలకు విద్య, భద్రత, సమాన హక్కులు అందించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ఆడపిల్లను చదివిస్తే ఒక కుటుంబమే కాదు ఒక దేశమే మారుతుందని, ప్రతి బాలికను గౌరవిస్తూ, ?ఆమె కలలను ప్రోత్సహిస్తూ, ఆమెకు సమాన అవకాశాలు కల్పించాలని మనమందరం సంకల్పిద్దామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' తరపున యు. వేణుగోపాల్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం, నో బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలికా విద్య ఆవశ్యకతకు సంబంధించి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని మాట్లాడుతూ మనదేశంలో బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు సమానత్వం గురించి బాలికలకు అవగాహన కల్పించి, ప్రోత్సహించడం కోసం, లింగ ఆధారిత వివక్షను తొలగించడం కోసం భారత ప్రభుత్వం 2008 నుండి జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, బాలిక విద్య యొక్క అవశ్యకతను విద్యార్థినీలకు తెలియజేశారు. డ్రాయింగ్ పోటీల్లో బి. మహేశ్వరి, బి. పూర్ణ షణ్ముఖరెడ్డి, ఆర్. లావణ్య సీనియర్స్ విభాగంలో, నాయుడు నాగ పూజితరెడ్డి, వై. భవ్య, షేక్. సన సాదియా జూనియర్ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. వీరికి గణతంత్రం దినోత్సవం రోజు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆమోదగిరిపట్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు హెచ?ం మెడబలిమి శేఖర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం సి డి పి ఓ టి. ఝాన్సీ, అంగన్వాడి సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లీ, ఐటిసి ఫినిష్ సొసైటీ అసోసియేట్ మేనేజర్ బి. మంజూషా, సివిల్ ఇంజనీర్ తిరుపతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించటం

## బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 24:
స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించటం అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. శనివారం బాపట్ల పట్టణంలోనే కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ నందు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరైనారు. కర్లపాలెం, పిట్టల వాని పాలెం మండలాలలో స్వచ్ఛ రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛరథం ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. ఇంటింటా ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను స్వచ్ఛ రథం ద్వారా సేకరించి పునర్వినియోగానికి పంపడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటికి ప్రతిగా నిత్యవసర సరుకులను అందించే స్వచ్ఛ రథం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజల నుండి వ్యర్థ పదార్థాలను సేకరించి అందుకుగాను ప్రతిగా కొబ్బరినూనె, సర్ఫ్, షాంపూలు, మంచి నూనె, గోధుమ పిండి, మినప్పప్పు వంటి 12 రకాల సరుకులను కూటమి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తుందన్నారు. పాత ఇనుము కేజీ రూ 20, న్యూస్ పేపర్ లు కేజీ రూ 15, పుస్తకాలు కేజీ రూ 10, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు కేజీ రూ 20, స్టీలు వస్తువులు కేజీ రూ 20, అల్యూమినియం కేజీ రూ 120, గాజు సీసా రూ 2 చొప్పున కొనుగోలు చేసి వస్తు మార్పిడి విధానం ద్వారా ఎవరికి ఏ నిత్యవసర సరుకులు కావాలంటే ఆ నిత్యవసర సరుకులు వారికి అందించడం జరుగుతుందన్నారు. అనంతరం కమిషనర్ రఘునాథరెడ్డి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, బాపట్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల



శ్రీనివాసరావు, భీమా వెంకట కోటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం చీరాల, జనవరి 24:
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బండారు హేమంత్ కుమార్, మువ్వల వెంకటరమణ, చీరాల నియోజకవర్గ సమన్వయకర్త అరవపల్లి కుమార్ సూచన మేరకు డాక్టర్ తాడివలస దేవరాజు అధ్యక్షతన కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు చీరాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా ఓబీసీ అధ్యక్షులు గాలం ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి కోక్కిలిగడ్డ శ్రీనివాస్ రాజు, బాపట్ల మండల అధ్యక్షులు నక్కల పెరిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట మహాత్మ జ్యోతిరావు పూలేకి పూలదండ వేసి జన నాయక్ కర్పూరి ఠాగూర్ సేవలను కొనియాడారు. నాయి బ్రాహ్మణ పెద్దలకు అతిని బోసుబాబు, నూకరాజు, మేడిశెట్టి రమణ, చీరాల పేరాల నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడు కొరవాడ సత్య నారాయణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీరాల పేరాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు వల్లూరి వెంకటస్వామి, వల్లూరి శ్రీనివాస్ రావు, మెడిసెట్టీ సత్యనారాయణ, వల్లూరి వెంకట సుబ్బారావు, కలవకురి శంకర్, అతిని గంగాధర్, బిజెపి నాయకులు బాపట్ల జిల్లా పార్లమెంటు కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శంకరశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ప్రగడ సూర్యకుమారి, రూరల్ అధ్యక్షుడు బక్కా మనోహర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు అవ్వారు హను ప్రసాద్, జిల్లా ఉప అధ్యక్షులు మెడికొండ భరణి రావు, డాక్టర్ తాడివలస దేవరాజు, కారంచెటి నగేష్ కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు కాకుమాను సుబ్బారావు, యేరిచర్ల మురళి, పేర్ల బ్రహ్మయ్య, బిట్రా శ్రీనివాస్, స్వర్గం బాల వెంకటేశ్వర్లు, దివి శ్రీనివాసరావు, రావు జగదీష్ సింగ్, దామిశెట్టి శ్రీనివాస గుప్త, మున్నం శ్రీనివాసరెడ్డి, ఉలిసి సతీష్, మండల బీజేపీ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ వైస్నవ్, చిప్పల శ్రీను పాల్గొన్నారు.

# సెయింటాన్స్ వాలీబాల్, కబడ్డీ జట్లు ఘన విజయం



రాయల్ జర్నలిజం వేటపాలెం, జనవరి 24:నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి జట్లు ఘన విజయం పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. కాలేజీలో శనివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో రెండు జట్లను కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు, పీడీ అన్నం శ్రీనివాసరావు, డైరక్టర్ వి. దోరనాగ సాయినాద్, మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీలకు ఎంపికైన ఆక్స్ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు

రాయల్ జర్నలిజం (నాగులుప్పలపాడు), జనవరి 24:
జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీలకు మండలంలోని ఉప్పుగుండూరుకు నందలి ఆక్స్ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు ఎమిపైనట్లు ఆక్స్ఫర్డ్ హైస్కూల్ డైరెక్టర్ యు. సత్యనారాయణ, లక్ష్మీ భవాని తెలిపారు. ఫిబ్రవరి 1న ఒంగోలు రంగనాయుడు చెరువు దగ్గర మాంటిస్సోరీ పబ్లిక్ స్కూల్ నందు జరగనున్న తథాగత్ బోధిధర్మ సిటోరియో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ బోధిధర్మ టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరుగునున్నాయని, ఈ పోటీలకు ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరు ఆక్స్ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు టి. లహరి, డి. పూజిత, ఏ. గోకుల్ సాయి నరసింహారెడ్డి,టి. గాయత్రీ దేవి, జి. ప్రీతి, సిహెచ్. షణ్ముఖి శివ, పి. ఆరాధ్య, ఎం. సాత్విక్, జె. హేమంత్ శ్రీ కార్తికేయ, పి. అబ్రహం లింకన్ ఎంపిక అయినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా చదువులో ఏకాగ్రత, మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం, ధైర్యం, ఆత్మరక్షణకు ముఖ్యంగా ఆడపిల్లలు దీనిని నేర్చుకోవాలని తెలియజేశారు.



# వేటపాలెంలో స్వచ్ఛ్ ఆంధ్రస్వచ్ఛ భారత్ కార్యక్రమం





రాయల్ జర్నలిజం వేటపాలెం, జనవరి 24:
వేటపాలెం పరిధిలోని సెంటర్‌లో స్వచ్ఛ్ ఆంధ్ర?స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం ను ప్రారంభించారు. ఈ నూతన పథకం ద్వారా ప్రజల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుప వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాలను సేకరిస్తూ చెడును ఇచ్చి మంచిని తీసుకెళ్ళు అనే నినాదంతో చెత్త ఇచ్చిన వారికి వంటింటి అవసరాలకు ఉపయోగపడే వస్తువులను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డీఎల్పీవో, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్యతో పాటు ఇతర స్థానిక నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.? పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ఎంజేఆర్ స్కూల్లో ముగిసిన క్రీడలు



రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 24:పబ్లిక్ డే వేడుకల సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ నారిపెళ్ల ప్రకాష్ రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన చీరాల విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆటల పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలలో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రో బాల్, రన్నింగ్ పోటీలు జరిగాయి. గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఎండి ప్రకాశ రావు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ యు. రాధాకుమారి, ఎస్ కె. సుభాని, ఎస్ కె. అల్లి సాహెబ్, పి. తులసి కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, వ్యాయమ ఉపాధ్యాయులు దాస్, శివబాబు పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.


# అన్నదానానికి విరాళం

రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 24:రథ సప్తమి సందర్భంగా పాతచీరాలలోని శ్రీ సూర్యనారాయణస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆదివారం నిర్వహించే అన్నదానం కార్యక్రమానికి చీరాల ఎన?ర్ అంద్ పీం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండున్నర బస్తాల బియ్యం, రూ. 2,000 నగదు విరాళం శనివారం గ్రౌండ్ నందు అందజేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, గుద్దంటి రమేష్, మోహనరావు, తుకారామ్, రామారావు, హనుమంతరావు, సురేష్, ప్రసాదరావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి గర్వకారణమైన సింగరేణి కాలరీస్?

హైదరాబాద్: సంస్థను లక్ష్యంగా చేసుకుని ఇటీవల రోజులుగా కావాలని కట్టుకథలు, పిట్టకథలు, విషపూరిత రాతలతో తప్పుడు ప్రచారం జరుగుతోందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క(దీ తీవ్రంగా మండిపడ్డారు. పెట్టుబడులు, కుట్రలు, అసత్య కథనాలతో ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.మీడియాతో మాట్లాడుతూ, "సింగరేణిపై వస్తున్న ఈ కథనాల వెనుక ఏ రాబందులు, ఏ గద్దలు, ఏ దోపిడీదారుల ప్రయోజనాలు దాగున్నాయో ప్రజలు గమనించాలి. ఏ నినాదం వెనుక ఎవరి లాభం ఉందో, తొలి పలుకుల రాతల వెనుక ఎవరి ఆజెండా ఉందో బయటపడాలి" అని భట్టి వ్యాఖ్యానించారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటైన సింగరేణిపై నిరాధార ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండించారు.సింగరేణిపై జరుగుతున్న అడ్డగోలు ప్రచారంపై నిజానిజాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని భట్టి స్పష్టం చేశారు. "పత్రికలే కాదు... కొందరు నాయకులు, సోషల్ మీడియాలోనూ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియాలంటే అవసరమైన డాక్యుమెంట్లన్నీ అందించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తప్పుడు ప్రచారం చేసే వారి అసలు ముఖాలు బయటపడతాయి" అని హెచ్చరించారు.2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన టెండర్లపై విచారణకు సిద్ధం.. హరీష్?రావు లేఖ రాయాలనుకుంటే నాకు రాయండి.. వాళ్లకు, వీళ్లకు లేఖ రాసి ఎందుకు ఇబ్బంది పెడతావ్.. ఆ లేఖ ఏదో నాకే రాస్తే.. నేనే విచారణకు ఆదేశిస్తా. అడ్డగోలుగా ఏదిపడితే అది రాస్తే నడవదు.. నేను ఆస్తులు సంపాదించుకునేందుకు రాలేదు.. సమాజంలో మార్పు కోసం వచ్చా.. నా పాదయాత్ర సమయంలో కూడా సింగరేణి కోసం పోరాడా.. సింగరేణిపై ఏ గద్దని, ఏ పెద్దలను వాలనీయను.. బొగ్గు బావులు తెలంగాణకు ఎంత అవసరమో నాకు తెలుసు-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కటెండర్ల విషయంలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని భట్టి కొట్టిపారేశారు. 2018లోనే కోల్ ఇండియా టెండర్ డాక్యుమెంట్?ను తయారు చేసి పంపించిందన్నారు. సైట్ విజిట్ తప్పనిసరి అన్న నిబంధనను కోల్ ఇండియానే పెట్టిందినే విషయాన్ని వెల్లడించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం లేదని వివరించారు. హరీష్?రావు లేఖ రాయడం మంచిదేనని, కేంద్రమంత్రి కిషన్?రెడ్డి విచారణ చేస్తామనడం కూడా స్వాగతించదగ్గ విషయమేనని చెప్పారు. అన్ని నిర్ణయాలను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. దర్యాప్తు జరిగితే నిజాలు మరింత స్పష్టంగా బయటపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సైట్ విజిట్ తప్పనిసరి అనే నిబంధన ఒక్క సింగరేణికే




పరిమితం కాదని భట్టి స్పష్టం చేశారు. రైల్వే శాఖలో, హిందుస్థాన్ కాపర్స్?, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీస్ లిమిటెడ్?, గుజరాత్ మినరల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్?, సెంట్రల్ మైనింగ్ డిజైనింగ్ అండ్ ప్లానింగ్ వంటి అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో కూడా ఇదే నిబంధన అమల్లో ఉందని గుర్తుచేశారు.సింగరేణిని దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న తప్పుడు ప్రచారానికి గట్టి చెక్ పెడతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. "నిజాలు, డాక్యుమెంట్లే మా ఆయుధాలు. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తాం. ప్రభుత్వ రంగ సంస్థల ప్రతిష్ఠను కాపాడుకుంటాం" అని తేల్చి చెప్పారు.

## మిథున్ రెడ్డిని అడ్డంగా బుక్ చేసేసిన సాయిరెడ్డి...! ఈడీ చెడుగుడు..!

అమరావతి :ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిందని భావిస్తున్న మద్యం స్కాంలో కర్త, కర్మ, క్రియ ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డే అంటూ గతంలో సీఐడీ సిట్ విచారణలో చెప్పిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి .. తాజాగా ఈడీ విచారణలో మరో బాంబు పేల్చారు. ఇప్పుడు ఆయనకు తోడు వైసీపీ సిట్టింగ్ ఎంపీ, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడైన మిథున్ రెడ్డిని కూడా బుక్ చేశారు.తాజాగా లిక్కర్ స్కాంలో ఈడీ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి మిథున్ రెడ్డి సలహా మేరకే



తాను తన అల్లుడి సంస్థ అయిన అరబిందో నుంచి ఏ1 నిందితుడు రాజ్ కెసిరెడ్డికి 100 కోట్లు ఇప్పించినట్లు వెల్లడించారు. వాస్తవానికి ఈ విషయం ప్రస్తుతం ఈడీకి చెప్పాల్సిన అవసరం ఉందో లేదో తెలియదు కానీ విజయసాయిరెడ్డి మాత్రం తొలిసారి ఈ విషయం వెల్లడించారు. దీంతో ఇప్పుడు సీఐడీ దర్యాప్తులో బయటపడని ఓ అంశం ఈడీ విచారణలో బయటపడినట్లయింది.లిక్కర్ స్కాంలో వైసీపీ అగ్రనేతల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చినా ఇప్పటివరకూ కేవలం ఎంపీ మిథున్ రెడ్డి ని మాత్రమే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం, ఆయన బెయిల్ పై బయటికి రావడం జరిగాయి. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డి ఈడీ విచారణలో చెప్పిన విషయాలతో మిథున్ రెడ్డి మరింతగా ఇరుక్కున్నారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డి విచారణ తర్వాత రోజే ఈడీ విచారణకు హాజరైన మిథున్ రెడ్డిని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇదే ప్రశ్న అడిగినట్లు తెలుస్తోంది.లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డికి 100 కోట్లు ఇప్పించమని విజయసాయిరెడ్డికి సలహా ఎందుకు ఇచ్చారని, అది అప్పుగానా లేక మద్యం వ్యాపారంలో పెట్టుబడిగానా వంటి ప్రశ్నల్ని ఈడీ ఆయనకు సంధించినట్లు తెలుస్తోంది. దీంతో మిథున్ రెడ్డి వద్ద దీనికి సమాధానం లేకుండా పోయినట్లు తెలుస్తోంది. వ్యాపార లావాదేవీల్లో భాగంగానే ఈ మొత్తం ఇప్పించినట్లు మిథున్ రెడ్డి చెప్పి ప్రస్తుతానికి బయటపడినట్లు సమాచారం. అయితే ఈడీ తదుపరి విచారణలో ఈ వ్యవహారం కీలకంగా మారితే మిథున్ రెడ్డికి కష్టాలు తప్పకపోవచ్చు.

## భారత్ కు ట్రంప్ మంత్రి బిగ్ న్యూస్..! రష్యాకు షాకిచ్చిన వేళ..!

హైదరాబాద్: రష్యా నుంచి డిస్కౌంట్ పై చమురు కొనుగోలు



చేస్తూ ఉక్రెయిన్ పై యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారని ఆరోపిస్తూ గతేడాది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై 50 శాతం సుంకాల మోత మోగించారు. ఇందులో 25 శాతం ప్రత్యక్ష సుంకాలు కాగా.. మరో 25 శాతం జరిమానా సుంకాలు. వీటిని తగ్గించాలంటూ భారత్ ఎన్నిసార్లు మొత్తుకున్నా ట్రంప్ కరుణించలేదు. పైగా భారత ప్రధాని మోడీ తనతో నేరుగా దీనిపై మాట్లాడలేదని, తన ఫోన్లు లిఫ్ట్ చేయలేదని ట్రంప్ సన్నాయినొక్కులు నొక్కుతూ వచ్చారు.అయితే తాజాగా ట్రంప్ ఏర్పాటు చేసిన గాజా శాంతి బోర్డులో చేరేందుకు ఆహ్వానం అందినా భారత్ పట్టించుకోకుండా మౌనంగా ఉండిపోవడం, అదే సమయంలో రష్యాతో చమురు దిగ్గుమతుల్ని సైతం తగ్గించుకోవడం చర్చనీయాంశమైంది. ఈ రెండు అంశాలు ట్రంప్ ను ఆలోచనలోకి నెట్టాయి. అలాగే భారత్ తో వాణిజ్య ఒప్పందం కూడా చాలా కాలంగా ప్రయత్నిస్తున్నా ముందుకు సాగడం లేదు. దీంతో ట్రంప్ ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్దమవుతున్నారు.భారత్ పై గతేడాది విధించిన 50 శాతం పన్నుల్లో సగానికి సగం తగ్గించాలని ట్రంప్ భావిస్తున్నట్లు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బ్రెస్సెంట్ వెల్లడించారు. రష్యా నుంచి చమురు దిగుమతుల్ని తగ్గించుకోవడం వల్ల భారత్ పై సుంకాల్ని సగం తగ్గించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. పొలిటికోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బెసెంట్ ఈ విషయం వెల్లడించారు. రష్యా చమురు దిగుమతులను తగ్గించాలనే భారతదేశం యొక్క చర్య ప్రస్తుతం భారతీయ వస్తువులపై విధిస్తున్న మొత్తం 50 శాతం సుంకాలలో కనీసం 25 శాతం పాయింట్లను తగ్గించడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించిందని అన్నారు.

## టీటీడీ నెయ్యి కేసు.. ఫైనల్ చార్జిషీటులో ఏముందంటే..?



హైదరాబాద్:తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసులో తుది చార్జిషీటును సీబీఐ సిట్ నెల్లూరు కోర్టులో కోర్టుకు సమర్పించింది. ఇందులో పలు సంచలన విషయాలు వెల్లడించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో కేసు వేయగా, సర్వోన్నత న్యాయస్థానం సూచనలతో సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసింది. ఈ దర్యాప్తులో టీటీడీ లడ్డూ ప్రసాదం తయారీకి అసలు నెయ్యినే వాడలేదన్న విషయం సీబీఐ తేల్చినట్లు కథనాలు వస్తున్నాయి. అదే సమయంలో పామాయిల్, రసాయినాలు కలిపి తయారు చేసిన నెయ్యిని టీటీడీకి సరఫరా చేశారని దర్యాప్తు సంస్థ నిగ్గు తేల్చింది. ఈ మేరకు కోర్టులో దాఖలు చేసిన చార్జిషీటులో సంచలన విషయాలు తెలియజేసింది.కల్తీ నెయ్యి కేసులో సీబీఐ సంచలన విషయాలను గుర్తించింది. పామాయిల్, కెమికల్ మిశ్రమాలతో కలిపి నెయ్యిని తయారు చేశారని గుర్తించినట్లు కోర్టుకు సమర్పించిన చార్జిషీటులో వెల్లడించింది. అంతేకాకుండా నెయ్యి కాంట్రాక్టు దక్కించుకున్న భోలే బాబా డెయిరీకి అసలు పాలు సేకరించిన చరిత్రే లేదని, టెండరు దక్కించుకున్న సరఫరా సంస్థలకు నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యమే లేదన్న చేదు నిజాన్ని సిట్ బయటపెట్టింది. కెమికల్స్, ముడి పదార్థాలు కలిపి భోలే బాబా డెయిరీ తయారు చేసిన నకిలీ నెయ్యి, ఏఆర్ డెయిరీ, వైష్ణవీ డెయిరీ ద్వారా టీటీడీకి సరఫరా అయినట్లు తమ విచారణలో తేలినట్లు తెలిపింది. ఈ మేరకు నెల్లూరు ఏసీబీ కోర్టులో తుది చార్జిషీటును సమర్పించింది.టీటీడీ అధికారులు, గత ప్రభుత్వ పెద్దలు, నెయ్యి సరఫరాదారులు కుమ్మక్కై ప్రణాళిక ప్రకారం కోట్లదా మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని సిట్ తన చార్జిషీటులో ఆరోపించింది. భోలే బాబా డెయిరీ, టీటీడీ బోర్డు పెద్దలు, అధికారులు నడిపించిన ఈ తతంగాన్ని కూలంకుషంగా వివరించింది. నెయ్యి సరఫరాలో కుట్రలకు ఆధారాలు సమర్పించడంతో పాటు టెండర్లలో నిబంధనల మార్పు ద్వారా అంతిమంగా ఎవరెవరు లబ్ధి పొందారు. ఢిల్లీలోని మలేషియా పామాయిల్ దిగుమతిదారు నుంచి హర్ష ఫ్రెష్ డెయిరీ పేరుతో పామాయిల్ అజయ్ కుమార్ సుగంధ్ అనే వ్యాపారి నుంచి కెమికల్ కనుగోలు చేసి ఫేక్ నెయ్యి ఎలా తయారు చేశారు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ పీఏ చిన్నప్పన్న, టీటీడీ క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎలా కుమ్మక్కయ్యారో చార్జిషీట్లో వివరించింది.కల్తీ నెయ్యి సరఫరా దందా మొత్తం భోలేబాబా డెయిరీ కేంద్రంగా నడిచిందని, దాని యజమానులు పామిల్ జైన్, విపిన్ జైన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర వహించారని సిట్ తెలిపింది. 2019-24 నడుమ టీటీడీకి 60.10 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా అయిందని, ఆ కాలంలో టీటీడీ ప్రొక్యూర్మెంట్, ల్యాబ్ తదితర విభాగాల్లో పనిచేసిన పలువురు అధికారులకు ఉద్యోగులు, కల్తీ నెయ్యి అని తెలిసినా కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి ఆ నెయ్యినే అనుమతించారని పేర్కొన్నట్లు చెబుతున్నారు. తద్వారా టీటీడీకి ఏకంగా రూ.250 కోట్ల వరకు దేవస్థానం నష్టపోయిందని, కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేందుకు వారు కారకులయ్యారని సిట్ చార్జిషీటులో తెలిపింది.గత ఏడాది ఆగస్టులో వేసిన తొలి చార్జిషీటులో 15 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్, ఇప్పుడు దర్యాప్తు ముగించి తుది చార్జిషీటు దాఖలు చేసింది. ఇందులో అదనంగా 21 మందిపై నేరారోపణ చేసింది. వారిలో 12 మంది టీటీడీ అధికారులు, ఉద్యోగులు, డెయిరీ నిపుణులు ఉన్నారు. ఈ కేసులో మొత్తం నిందితుల సంఖ్య 36 కాగా, అందులో ఐదు డెయిరీ సంస్థలు ఉన్నాయి. తుది చార్జిషీటులో 21 మంది నిందితులపై చేసిన నేరారోపణలకు సంబంధించి ప్రతి అంశంపైనా కోర్టుకు ఆధారాలు సమర్పించింది.

## షోరూం వద్దనే కారు, బైక్ రిజిస్ట్రేషన్స్.. కావాల్సిన పత్రాలు ఇవే..

